# బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాం సిడిపిఓ బి.శాంతిదుర్గ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఫిబ్రవరి 18:**
శ్రీకాళహస్తిమహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి జరిగిన ఆది దంపతుల కళ్యాణ మహోత్సవంలో ఐసిడిఎస్ విభాగంలోని అంగన్వాడి అధికారులు వివిధ శాఖల అధికారులతో కలిసి పదిచోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేశామని శ్రీకాళహస్తి సిడిపిఓ శాంతి దుర్గ తెలియజే శారు. రాత్రంతా తానే స్వయంగా నాలుగు చతుర్మఖ మాడ వీధులలో పర్యటిస్తూ నూతన వధూవరులను పలకరిస్తూ. వారి వివాహ సందర్భంగా అభిమానులు అభినందనలు తెలియజేస్తూ వారికి శ్రీకాళహస్తి దేవస్థానం ఇచ్చిన అనుమతి పత్రాలను పరిశీలించామని అన్నారు. అదేవిధంగా వసతి గృహాల నందు ఎవరెవరికి గదులను కేటాయించారో వసతి గృహాల రిజిస్టర్లను పరిశీలించి ఎక్కడ బాల్య వివాహాలు జరగకుండా 100% కార్యాచరణ చేపట్టామని ఆమె తెలియజేశారు. స్వామి అమ్మవాళ్ళ కళ్యాణసం సందర్భంగా నూతనవధూ 59 నూతన వధూవరులు వివాహం చేసుకున్నారని. భక్తులు స్వామి అమ్మ వారికి చదివింపులు రూ.2,26,476/-లు అందజేశారు. ఈ కళ్యాణోత్సవంతో శ్రీకాళహస్తి ని చతుర్మఖ మాడవీధులు కళ్యాణ శోభతో విరాజిల్లుతూ నూతన వధువువరులు వివాహం చేసుకున్నారన్నారు.

# కూలి బలరామయ్య మృతి బాధాకరం : గాలి మురళి నాయుడు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి18:**
శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం కొణతనేరి గ్రామ పంచాయితీ గుర్రప్ప నాయుడు కండ్రిగ హరిజనవాడకు చెందిన బలరామయ్య కిడ్నీల వ్యాధితో బాధపడుతూ మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గోగినేని భాస్కర్ నాయుడు, మాజీ ఎంపీటీసీ సింగమాల భాస్కరయ్య, కస్తూరయ్య, బూత్ ఇంచార్జ్ లెక్కల మురళి నాయుడు తదితర నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ బలరామయ్య పార్టీకి ఎంతో సేవ చేశారని, వారి కుమారులు కూడా పార్టీకి సేవ చేస్తారని వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# వినూత్నం సృజనాత్మక మేళవింపు వర్లీ ఆర్ట్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీతలు డాక్టర్ వరలక్ష్మి, దీపిక




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి18:**
శ్రీకాళహస్తి వినూత్నం సృజనాత్మకత మేళవింపే వర్లీ ఆర్ట్ అని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీతలు డాక్టర్ వరలక్ష్మి, కుమారి సాయి దీపిక అన్నారు. గివింగ్ హాండ్స్ ఫౌండేషన్ వృద్ధాశ్రమ శ్రీకాళహస్తి వ్యవస్థాపకులైన వీరిరువురికి వర్లి చిత్రకళ ద్వారా రామాయణాన్ని వినూత్న పద్ధతుల్లో చిత్రీకరించినందుకు గాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కడం పై బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గిరిజన తెగలో అరుదుగా కనిపించే వర్లి ఆర్ట్ ద్వారా అతి సులువుగా విద్యా బోధన చేయొచ్చని వివరించారు. 9,10వ తరగతులు చదివే విద్యార్థులకు వారి పాఠ్యాంశాల్లోని సంపూర్ణ రామాయణాన్ని మొత్తం 20 నిమిషాల్లో రివిజన్ చేసే విధంగా వర్లీ చిత్రకళ దోహదపడుతుందని తెలిపారు. అతి సులువైన త్రిభుజాలు వృత్తాలు, గీతలు ద్వారా పురాణ ఇతిహాసాలను పరిచయం చేస్తూ విలువలతో కూడిన విద్యను వినూత్న రీతిలో విద్యార్థులకు అందించే విధంగా తాము త్వరలో వంద స్కూళ్లలో కార్యాచరణ చేపట్టనున్నామని తెలియజేశారు. ఈ వర్లి చిత్రలేఖనం ద్వారా 20 నిమిషాలలో విద్యార్థులకు చిత్రలేఖనంలో ఆసక్తితో పాటు రామాయణంలోని నీతిని తెలుసుకునే విధంగా అవగాహనా సదస్సులు నిర్వహించను న్నామని పేర్కొన్నారు. తొట్ట తొలిగా తాము తీసుకొచ్చిన పరిశోధనాత్మక వర్లీ ఆర్ట్ ను నూతన జాతీయవిద్యా విధానంలో సైతం ప్రవేశ పెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు వివరించారు. వృత్తి నైపుణ్య విద్యగా కూడా వర్లి ఆర్ట్ దోహద పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గివింగ్ హ్యాండ్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండే రంజాన్ మాసం ప్రారంభం.



**వీకోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి18:**
వీ.కోట మండలం,నేడు సౌదీ అరేబియాలో నెలవంక దర్శనం ఇవ్వడంతో నేటి నుండేనే రంజాన్ మాసం ప్రారంభం అవుతుందని ముస్లిం మత పెద్దలు మరియు సౌదీ అరేబియా సుప్రీంకోర్టు ప్రకటన విడుదల చేయడంతో మన భారతదేశంలో కూడా నేటి నుండేనే రంజాన్ మాసం ప్రారంభం అయినదని పవిత్ర రంజాన్ మాసం ఉపవా సాలను నేటి నుండి ప్రారంభించాలని వీకోట మండలంలోని ముస్లిం మత పెద్దలు తెలియజేసినారు.

# అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ ఆర్ సిపి నాయకులు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 18:**
మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన గంగాధర నెల్లూరు నియోజ కవర్గ వైఎస్ ఆర్సిపి సమన్వయకర్త కృపాలక్ష్మి, వెదురుకుప్పం మండల వైఎస్సార్సీపి నాయకులు రామయ్య, శివాజీ, హేమ శేఖర్ రెడ్డి, మధు తదితరులు.అంబటి రాంబాబు కుమార్తె మౌనికాతో మాట్లాడుతూ అధైర్యపడకూడదని, పార్టీ తరపున అందరూ వారి పక్షంలో ఉన్నా మని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులతో సానుభూతి తెలిపి, ఏ ఇబ్బందులు ఉంటే చెప్ప మని సూచించారు.

# తెలుగు విభాగం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు ప్రారంభం




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి18:**
కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ వారి ఆర్థిక సహకారంతో బ్లాక్ బక్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో తెలుగు శాఖ వారు తెలుగు నవల - సామాజిక చైతన్యం అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎల్ బి ప్రదీప్ కుమార్ సూచనల మేరకు జరిగిన కార్యక్రమానికి పి కె ఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ సమాజాన్ని సాహిత్యం ప్రభావితం చేస్తుందనడంలో సందేహం లేదని, అలాగే ఆధునిక సాహిత్యంలో కథ, నవల, నాటకం అనేక సాహితీ ప్రక్రియల్లో విభిన్నమైన ప్రక్రియ నవల అని తెలియజేస్తూ, నవల ద్వారా మానవ జీవితాన్ని, సంస్కృతి, సాంప్రదాయాలను సంపూర్ణంగా విశ్లేషించే అద్భుతమైన ప్రక్రియ అని గుర్తు తెలిపారు. అలాంటి నవలా సాహిత్యం మీద జాతీయ సదస్సు నిర్వహించిన తెలుగు విభాగాధిపతి డా ఏ చంద్రబాబును పలువురు అభినందించారు. అనంతరం ముఖ్య అతిథి మాట్లాడుతూ కాలానుగుణంగా సమాజంలోని వినూత్నమైనటు వంటి సాంఘిక దురాచారాలను రూపుమాపుకుంటూ సమాజనికి కృషి చేసిన సాహిత్యం నవల అని తెలిపారు. అలాగే ద్రవిడ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆచార్యులు కిన్నెర శ్రీదేవి మాట్లాడుతూ ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగు సాహిత్యంలో వినూత్నమైన మార్పులు రావడం, అణిచివేతకు గురైనటువంటి కాలం నుండి అనేక వర్గాల వారికి స్వేచ్ఛ స్వాతంత్రం విముక్తి లభించడానికి కృషి చేసినటువంటి సాహితీ ప్రక్రియలలో నవల ప్రధానమని గుర్తు చేశారు. తెలుగు సాహిత్యంలో ప్రముఖ రచయిత నవలాకారుడైన డా వి ఆర్ రాసాని మాట్లాడుతూ ప్రతి తరంలోనూ సమాజాన్ని ప్రభావితం చేసే రచనలు రావడం ఒక ఎత్తు అయితే సమాజాన్ని చైతన్య పరిచే కోణంలో నవలలు రావడం ఒక ఎత్తు అని, సమాజంలో ఉన్న కుళ్ళును కడిగి వేయడానికి ఒకనాటి బూర్జువా వ్యవస్, భూస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసి బానిస సంకెళ్ల నుండి విముక్తున్ని కలిగించిన సాహిత్యం నవలాని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బెండన కుప్పం బాబు,11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, కదిరప్ప, పి యం ఉష కోఆర్డినేటర్ వి నారాయణమూర్తి, డా కె మాధవి, నమ్రత, తెలుగు అధ్యాపకులు డా గొర్రెల నాగరాజు, డి ఈశ్వరాచారి తదితర అధ్యాపక, అధ్యాపకేతర్లు, విద్యార్థిని, విద్యార్థులు, వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.




# పనులు చేయకుండానే బిల్లులు ఎలా పెడతారు...?

**ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు మాయాజాలం**
**చెట్లు లేకుండానే నగదు బదిలీ**
**అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన దోమ పిడి రవికుమార్**




**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 18:**
గ్రామీణ ప్రాంతంలో వలసలను నిర్మించాలని గ్రామంలోని వారికి పనులు కేటాయించాలని ఉన్నత లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టడం జరిగింది. కానీ శ్రీ రంగరాజపురం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఉపాధి సామాజిక తనిఖీల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు మాయాజాలం గుర్తు రట్టయింది. ఉపాధ హోమి దోమ పిడి రవికుమార్ ఆధ్వర్యంలో బహిరంగంగా సామాజికతను నిర్వహించారు. ఈ తనికెళ్ళు పుల్లూరు ప్రతామాపురం వంగుంట ఈకే కండ్రిగ పంచాయతీల్లో పాటు కొన్ని పంచాయతీలు ఉపాధి హామీ పనులు చేయకుండానే ఇతరులకు బిల్లులు పెట్టిన వైనం బట్టబయలైంది. చెట్లు ఒక రైతులకు మంజూరు చేస్తే మరొక రైతు పురంలో చెట్లు నాటడం జరిగింది.0 తక్కువ పని చేసి ఎక్కువ కొలతలు కొలిచి బిల్లులు మంజూరు చేసుకున్నట్లు అలాగే కూలీలకు డిమాండ్ ఇచ్చి రసీదు ఇవ్వకుండా బిల్లులు మంజూరు చేసుకున్నట్లు గుర్తించారు. కోట్లలో పనులు క్షేత్రస్థాయిలో మాత్రం పనులు నీళ్లు అని ఎంత అవినీతి చేస్తుంటే మండల అధికారులు ఏం చేస్తున్నట్లుఅని పిడి రవికుమార్ అధికారుల ప్రశ్నించారు. అవినీతికి పాల్పడ్డ ఫీల్డ్ అసిస్టెంట్ లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. 2024-2025 మార్చ్ పనులకు గాను 12 కోట్ల 14 లక్షల 39వేల612 రూపాయలు పనులు జరిగింది. అందులో 36,662 చేయడం జరిగిందని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి చేసిన పనులను గుర్తించాలని అన్నారు. కొన్నిచోట్ల గ్రామసభలు నిర్వహించకుండానే సభలునిర్వహించినట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు.ఆ కార్యక్రమానికి ఎంపీడీవో వనజ, ఏపీఎం లలిత, ఏపీడీ మురజ్ టిఏ లు నౌషాద్ , రేఖ, రామ్మూర్తి ఫీల్డ్ అసిస్టెంట్లు శకుంతల రేఖ జ్యోతి జీవ, నేతాజీ సుధాకర్ రాజేష్ సదా, మునిరత్నం ఆనంద్ రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెదురుకుప్పం మండలంలో మామిడి రైతుల అవగాహన సదస్సు




**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి18:**
మండల ఆర్టికల్చర్ శాఖ ఆధ్వర్యంలో మామిడి రైతుల అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు మోహన మురళి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరోసారి రైతులపై ఉండే అభిమానాన్ని చాటుకున్నారని అన్నారు. ఉండవల్లి అరకట్ట సమీపంలో వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన గేట్స్ చైర్మన్ బిల్ గేట్స్, రైతులకు ఏఐ, అగ్రిటెక్ సేవలు అందిస్తున్నారని చంద్రబాయుని ప్రశంసించడం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణమని మోహన మురళి పేర్కొన్నారు.కుటమి ప్రభుత్వం మామిడి రైతులకు సబ్సిడీ ద్వారా రూ.4కే పండ్లు అందించడం, డ్రిప్ ఆవర్తన, వ్యవసాయ పరికరాలు అందించకపోవడం రైతులు గుర్తుంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం, అగ్రికల్చర్ అధికారి వనిత, హార్టికల్చర్ అధికారి, రైతులు పాల్గొన్నారు.

# లోకనాథ్ రెడ్డిని పరామర్శించిన వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ మండలాధ్యక్షుడు

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 18:**



వెదురుకుప్పం మండలం మాజీమండలా ధ్యక్షుడు లోకనాథ్‌రెడ్డిని పరామర్శించిన చిత్తూరుజిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.చంగల్రాయ రెడ్డి, ఎస్ఆర్ పురం ఏఎంసి వైస్ చైర్మన్ రావెళ్ల దేవరాజుల నాయుడు, బొంబేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆర్. వెంకటాద్రి నాయుడు, చవటగుంట సొసైటీ డైరెక్టర్ మనోహర్ నాయుడు.పార్టీ సోలిడారిటీని తెలియ జేస్తూ కుటుంబ సభ్యులతో మాట్లా డారు. లోకనాథ్ రెడ్డి,ఆరోగ్యం గురించి వివరాలు తెలుసుకుని,అవసర సహాయం అందిస్తామని హామీఇచ్చారు. వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీ కార్యకర్తల అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.

## హిందూపురంలో నేడు - రేపు ఎమ్మెల్యే
# నందమూరి బాలకృష్ణ 2 రోజుల పర్యటన ఖరారు

**హిందూపురం,ఐచిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి18:**



స్థానిక శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ హిందూపురంలో 2 రోజుల పర్యటన ఖరారైనట్లు హిందూపురం ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదలైంది. తొలి రోజు 19న గురువారం ఉదయం 9 గంటలకు లేపాక్షి మండలం మానేపల్లి నుండి గౌరిగానపల్లి వరకు రూ. రెండు కోట్ల 60 లక్షలతో నిర్మించే బిటి రహదారికి భూమి పూజ చేస్తారు. ఉదయం 9 -30 గంటలకు లేపాక్షి మండలం పులమతి చెరువు మరువ దగ్గర హంద్రీ నీవా జలాలకు జల హారతి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు లేపాక్షి మండలం నాగేపల్లి - కొత్తపల్లి - కోడిపల్లి గ్రామాలకు రూ.3.5 కోట్లతో నిర్మించే బిటి రహదారికి భూమి పూజ చేయనున్నారు.ఉదయం 11 గంటలకు హిందూపురం పట్టణంలో రూ.8 కోట్లతో నిర్మించే పట్టుగుళ్ల మార్కెట్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులకు శంకుస్థాపన చేస్తారు. అదే రోజు ఉదయం 12 గంటలకు హిందూపురం మండలం కిరికెర గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం చేస్తారు. మధ్యాహ్నం భోజనం అనంతరం 3 గంటలకు హిందూపురం మండలం బాలంపల్లి మోడల్ స్కూల్ లో రూ.1.25 కోట్లలతో నిర్మించిన హాస్టల్ భవనం ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం 3 -45 గంటలకు ముద్దిరెడ్డిపల్లి (38 వ వార్డు )లో రూ 10 లక్షలతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం కావిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 4-15 గంటలకు ముద్దిరెడ్డిపల్లి 36 వ వార్డులో సీసీ రహదారికి భూమి పూజ చేస్తారని నాయకులు తెలిపారు. హిందూపురం పట్టణంలో సాయంత్రం 4-45 గంటలకు రైల్వేస్టేషన్ రోడ్డులో రహదారి నిర్మాణ పనులు పరిశీలిస్తారు. సాయంత్రం 5-30 గంటలకు వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ. 8 లక్షలతో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభం కావిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యదర్శులు పేర్కొన్నారు.20 వ తేదీ శుక్రవారం ఉదయం 10-30 గంటలకు చౌడేశ్వరి కాలనీలో నూతన భవనానికి భూమి పూజ చేస్తున్నట్లు ఆ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురంపర్యటనను విజయవంతం చేయాలని కూటమి నాయకులు కోరారు.

## తిరువనంతపురం శ్రీపద్మనాభస్వామి వారి సేవలో
# చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి18:**



కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం శ్రీ పద్మనాభస్వామి వారి ఆలయాన్ని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు సందర్శించారు. శ్రీపద్మనాభస్వామి వారి సేవలో తరించారు. సాంప్రదాయ దుస్తుల్లో స్వామి వారిని దర్శించి, మొక్కులు చెల్లించుకున్నారు.తిరువనంతపురం శ్రీపద్మ నాభస్వామి వారి దర్శించుకోవడం మహా ద్భాగ్యంగా భావిస్తున్నాను అని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆనందం వ్యక్తం చేశారు.

